
10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు 8




బహదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా నిర్మిస్తున్న అక్రమ కట్టడం సైట్ మ్యాప్..

- దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ప్రమాదకర అక్రమ కట్టడాకే ప్రాధాన్యత..
- బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 62/1ఎ, 62/1/ఎ, ప్లాట్ నెం.205, 206 అండ్ 13లో అనుమతులు..
- దుండిగల్ మున్సిపల్ పర్మిషన్ ఫైల్ నెంబర్: 009036/BP/DUND/3144/0069/2024..
- మున్సిపల్ నుంచి 2024 సెప్టెంబర్ 26న "స్టిల్ట్+5" అంతస్తుల రెసిడెన్షియల్ అనుమతులు మంజూరు..
- 900 (783.68 మీటర్లు) గజాల్లో నిర్మాణానికి స్టిల్ట్‌లో పార్కింగ్, చుట్టూ 4 మీ. సెట్‌బ్యాకులు..
- జీరో సెట్‌బ్యాకులతో, పార్కింగ్ స్థలం ఆక్రమణ.. చోద్యం చూస్తున్న టౌన్‌ప్లానింగ్..
- అక్రమ నిర్మాణ దారులతో టౌన్‌ప్లానింగ్ అధికారి కుమ్మక్కు అవుతున్నట్టు తేటతెల్లం..!
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కట్టడాలుగా.. అక్రమార్కుల బరితెగింపు..
- ముడుపులు ముట్టాయంటే..! పర్మిషన్‌లకు, నిర్మాణాలకు పొంతన లేకుండా కట్టడాలు..

# "అనుమతులు" ఉన్నా..! "నిబంధనలు" సున్నా..!

## "స్టిల్ట్+5" అంతస్తుల్లో పార్కింగ్ స్థలం కబ్జా..! 4 మీటర్ల సెట్‌బ్యాకుల్లోనూ అక్రమ కట్టడం..!!

దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ముడుపులతో ప్రమాదకర అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని స్పష్టమవుతుంది.. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తున్నారు.. బౌరంపేట్ ఎస్ఆర్‌కే వెంచర్ కమాన్ పక్కనే 100 ఫీట్ల రోడ్డు ఎఫెక్ట్‌లో..! స్టిల్ట్(పార్కింగ్) 5 అంతస్తులకు 930 గజాల్లో రెసిడెన్షియల్ పర్మిషన్ పొంది.. అక్రమ సెల్లార్‌తో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం..! బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులో సుమారు 1000 గజాల్లో రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణం, అందులో "నారాయణ హైస్కూల్"కి అద్దెకు ఇచ్చారు.. ఇప్పుడు బహుదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా 940 గజాల్లో "స్టిల్ట్‌లో పార్కింగ్ పైన 5 అంతస్తులకు" అనుమతులు తీసుకున్న నిర్మాణ దారుడు.. "స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలం కబ్జాచేసి నిర్మాణం.. భవనం చుట్టూ 4 మీటర్లు(13 ఫీట్లు) సెట్‌బ్యాకులను కబ్జాచేసి నిర్మాణం.. పలుకుబడితో టౌన్‌ప్లానింగ్ అధికారి విధుల నిర్వహణ, ప్రమాదకర కట్టడాల కోసమే కాబోలు.. ముడుపులు చెల్లిస్తే బరితెగించి ప్రోత్సహిస్తారా అంటూ సర్వత్రా విమర్శలు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 27:

- మున్సిపల్ విజిలెన్స్ నిఘా వైఫల్యంతో ప్రమాదకర కట్టడాలతో రిస్కులో ప్రజలు..
- టౌన్‌ప్లానింగ్ అధికారి సంజనా సౌజన్యంతోనే..! ఈ తప్పుడు నిర్మాణాలు నిర్మితం..
- ఉన్నతాధికారులతో ఇబ్బందులు వస్తే..! పలుకుబడి ఉందనే ధైర్యం కాబోలు..



టెక్ మహీంద్రా ఎదురుగా 940 గజాల్లో పర్మిషన్ ఉన్న అక్రమ కట్టడం..

-2లో

# కురవి శ్రీ భద్రకాళి-వీరభద్రస్వామి కళ్యాణం..!

విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తున్న.. కురవి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణం..



- మహబూబాబాద్ జిల్లా కురవి మహా పుణ్యక్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు..
- వీరభద్రస్వామి కళ్యాణానికి ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు..
- కళ్యాణోత్సవంలో ఎలాంటి అవంచాచనీయ ఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు..
- ఆలయ ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులో అత్యంత సుందరంగా ప్రకాశిస్తున్న ఆలయం..

-3 లో


## సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో..

# వరల్డ్ ఎన్‌జీవో 'డే'..

ఘనంగా ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం వేడుకలు..

- వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు..
- అధ్యక్షులు అంజయ్య నిర్వహణలో ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షతన..
- పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్‌ని నిర్మూలించి ర్యావరణాన్ని కాపాడాలన్న కోలా రవీందర్..

-5 లో



# "అనుమతులు" ఉన్నా..! "నిబంధనలు" సున్నా..!

ఒకవైపు అక్రమ నిర్మాణాలను నియంత్రించడానికి, అధికారుల అక్రమార్జనకు చెక్ పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "టిజి-బిపాస్" చట్టం అబాసు పాలవుతుంది.. తెలంగాణ ఏర్పాటు అనంతరం 2019లో ఈ కొత్త మున్సిపల్ యాక్ట్ "టిజి-బిపాస్" చట్టాన్ని అమలు చేసింది.. ఆరంభంలో కఠినమైన నిబంధనలు ఉన్నప్పటికీ..! కొందరు అవినీతి అధికారుల మేదస్సుతో కోర్టు కేసుల పేరుతో రెండు నోటీసుల ప్రక్రియ, రెండింతల ఇంటిపన్ను, అంశాలను "టిజి-బిపాస్" చట్టంలో మిళితం చేశారు.. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు చట్టాన్ని ధిక్కరించి, నిర్వీర్యం చేస్తున్నారు.. "జిల్లా స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ" పేరుతో దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా కాలయాపన చేస్తూ అక్రమార్కులకు సహకరిస్తున్నారు..


**OFFICE OF THE DUNDIGAL Municipality/Municipal Corporation** TG-bPASS

**Medchal-Malkajgiri DISTRICT**

**APPROVAL FOR BUILDING CONSTRUCTION**

To,

Sri/Smt. Sri M/S.INTECH ANALYTICAL INSTRUMENTS , REPRESENTED BY ITS MANAGING PARTNERS:1)SRI. LINGINENI KOTESWARA RAO S/O. LINGINENI NARASIMHA RAO , 2)SMT. LINGINENI RAJESWARI W/O. LINGINENI KOTESWARA RAO. S/o .

epresented By: M/S.INTECH ANALYTICAL INSTRUMENTS
Address: PLOT NO 680,ROAD NO 15/4 SRIMAAN RESIDENCY ,VASANTHA NAGAR COLONY NEAR BUS STOP JNTU KUKATPALLY.
Pin Code : 500085
Telangana.

| | | |
|---|---|---|
| FILE No. | : | 009036/BP/DUND/3144/0069/2024 |
| PERMIT No. | : | 0053/BP/3144/2024 |
| DATE | : | 26 September, 2024 |

Sir / Madam,

Sub: DUNDIGAL Municipality/Municipal Corporation - Medchal-Malkajgiri District - TG-bPASS - Construction of Residential Bldg/Apartment building - Approval - under section 174(6) of Telangana Municipalities Act 2019 - Issued.

Ref: 1.Your Application dated: 17 August, 2024
2.G.O.Ms.No.168, M.A., dt.07-04-2012.
3.G.O.Ms.No.7, M.A., dt.05-01-2016.
4.GO. Ms. No. 62 MA dated 21.03.2020
5.Telangana Municipalities Act, 2019
6.TG-bPASS Act, 2020

Your application submitted in the reference 1st citied has been examined with reference to the rules and regulations in force and permission is hereby sanctioned conditionally as detailed below:

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **A** | **APPLICANT AND LICENSED PERSONNEL DETAILS:** | | | | | | | |
| 1 | Applicant | Sri M/S.INTECH ANALYTICAL INSTRUMENTS , REPRESENTED BY ITS MANAGING PARTNERS: 1)SRI. LINGINENI KOTESWARA RAO S/O. LINGINENI NARASIMHA RAO , 2)SMT. LINGINENI RAJESWARI W/O. LINGINENI KOTESWARA RAO. S/o . | | | | | | |
| 2 | Represented By | M/S.INTECH ANALYTICAL INSTRUMENTS | | | | | | |
| 3 | Developer / Builder | . | | | | Lic.No. | . | |
| 4 | Licensed Technical Person | VENU CHANDRAGIRI | | | | Lic.No. | CA/2016/73950 | |
| 5 | Structural Engineer | K.SHAILESH | | | | Lic.No. | G1/121/2024 | |
| 6 | Others | NA | | | | | | |
| **B** | **SITE DETAILS** | | | | | | | |
| 1 | Survey / Premises No. | 62/1A , 62/1/A | | | | | | |
| 2 | Plot No. | 205 & 206 AND 13 | | House No. | | . | | |
| 3 | Is this plot part of | LRS Approved | | | | | | |
| | LRS Proceeding No. | M/DUND/001176/2020 , M/DUND/000006/2020. | | LRS Proceeding Date | | | 26/02/2024 | |
| 4 | Street | BAHADURPALLY | | | | | | |
| 5 | Village | Bahadurpally | | Locality | | BAHADURPALLY | | |
| 6 | Town / City | NA | | Ward | | NA | | |
| **C** | **DETAILS OF PERMISSION SANCTIONED** | | | | | | | |
| **Building - A (A) (Height (m): 14.95)** | | | | | | | | |
| 1 | Floors | Ground | | Upper floors | | Parking floors | | |
| 2 | Use | No. | Area (m2) | No. | Area (m2) | Level | No. | Area (m2) |
| a | Residential | 0 | 0.00 | 5 | 1,426.20 | Cellar | 0 | 0.00 |
| b | Commercial | 0 | 0.00 | 0 | 0.00 | Stilt | 1 | 309.54 |
| c | Others | 0 | 0.00 | 0 | 0.00 | U.Floors | 0 | 0.00 |
| d | No of floors | 1 Stilt + 5 upper floors | | | | | | |
| e | Set backs (m) | Front | | Rear | | Side I | | Side II |
| | | 3.00 | | 4.00 | | 4.00 | | 4.00 |
| 4 | Site Area (m2) | 783.68 | | | | | | |
| 5 | Road affected area (m2) | 0 | | | | | | |
| 6 | Net Area(m2) | 783.68 | | | | | | |
| 7 | Tot-lot (m2) | 0 | | | | | | |
| 8 | Height (m) | 14.95 | | | | | | |
| 9 | No. of RWHPs | 2 | | | | | | |
| 10 | No. of Trees | NA | | | | | | |
| 11 | Others | NA | | | | | | |

009036/BP/DUND/3144/0069/2024 Page 1 of 5

టెక్ మహీంద్రా ఎదురుగా ఉన్న అనుమతులున్న అక్రమ కట్టడం పర్మిషన్..




అదే అక్రమ నిర్మాణంలో సెట్‌బ్యాకులు, స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలం ఆక్రమించి నిర్మాణం..


**విజిలెన్స్ అధికారుల నిఘా వైఫల్యం కూడా ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.. మరోవైపు "రాసిలోనిదే దోసెడు" అన్న తెలంగాణ సామెతకు అద్దంపడుతూ..! అధికారులు పుచ్చుకుంటున్న ముడుపుల్లో కొంత విజిలెన్స్ అధికారులకూ వాటాలు వెళ్తున్నట్లు ఓ సమాచారం..? అందుకే మున్సిపల్‌పై విజిలెన్స్ నిఘా ఉండటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, తప్పుడు అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..**

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ అధికారులు బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు అనడంలో అతిశయోక్తి కాదు.. రెసిడెన్షియల్ అనుమతులు–కమర్షియల్ కట్టాడాలతో లక్షల్లో ముడుపులు తీసుకుంటున్నట్లు సంబంధిత కట్టడాలే నిదర్శనం..! దీనికితోడు జీరో సెట్‌బ్యాకులు, స్టిల్ట్‌లో పార్కింగ్‌లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడానికి అదనంగా మరికొన్ని ముడుపులు దండుకుంటున్నట్లు వస్తున్న ఆరోపణలకు ఈ అక్రమ కట్టడాలు బలం చేకూరుస్తున్నాయి.. లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ పట్టించుకోరు..! "కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ"కి ట్విట్టర్‌తో(ఎక్స్) దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. మున్సిపల్ విజిలెన్స్ నిఘా వైఫల్యంతో ప్రమాదకర కట్టడాలను ప్రోత్సహిస్తూ ప్రజలను రిస్కులో పెడుతున్న వైనం.. హైదరాబాద్ మహానగరంలో షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో సంభవించే అగ్నిప్రమాదాలలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థను చక్కబెట్టడంలో ప్రభుత్వాలు విఫలం.. పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినా..!హాహాఫిర్యాదులు వచ్చినా..! ప్రమాదకర కట్టడాలకే దుండిగల్ మున్సిపల్ అధికారుల ప్రాధాన్యత..

## నాలుగు మీటర్ల సెట్‌బ్యాకులు కబ్జా..! స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలం కబ్జా..!

దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలను బరితెగించి ప్రోత్సహిస్తున్నారు.. అనుమతులు మంజూరు చేసిన అధికారులు, పర్యవేక్షణ విస్మరించి, ప్రమాదకర కట్టడాలు ప్రోత్సహిస్తున్నారు.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 62/1ఎ, 62/1/ఎ లో ప్లాట్ నెంబర్ 205, 206 అండ్ 13 లో సుమారు 940 గజాలు (783.68 మీ.) స్థలానికి రెసిడెన్షియల్ అనుమతులకు దుండిగల్ మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్నారు.. 2024 సెప్టెంబర్ 26న టౌన్‌ప్లానింగ్ అధికారులు దుండిగల్ మున్సిపల్ పర్మిషన్ ఫైల్ నెంబర్: 009036/BP/DUND/3144/0069/2024.. ప్రకారం సింగిల్ విండో "స్టిల్ట్‌లో పార్కింగ్ ప్లస్ పైన 5 అంతస్తులకు అనుమతులు మంజూరు చేశారు.. ప్లాట్ సైజు (940 గజాలు) "ఎల్" ఆకారంలో ఉండటంతో..! టిజి–బిపాస్ చట్టం నిబంధనల ప్రకారం..! నిర్మాణం ముందు భాగంలో "3 మీటర్లు" (10 ఫీట్ల సెట్‌బ్యాకులు)..* మిగతా మూడు వైపులా "4 మీటర్లు" (13 ఫీట్లు సెట్‌బ్యాకులు) ఉండాలి.. స్టిల్ట్‌లో పార్కింగ్ మాత్రమే ఉండాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు.. అయినప్పటికీ సంబంధిత అక్రమ నిర్మాణ దారుడు టిజి–బిపాస్ చట్టాన్ని ధిక్కరించి నిర్మాణం చేపడుతుంటే..! అధికారులు సైలెంట్‌గా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. సెట్‌బ్యాకుల స్థలం ఆక్రమించి భవనం నిర్మిస్తుండగా..! స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలాన్ని కూడా గదులుగా నిర్మించాడు..




సైట్ స్కెచ్ మ్యాప్..



# కురవి శ్రీ భద్రకాళి- వీరభద్రస్వామి కళ్యాణం..!



విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తున్న.. కురవి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణం..

- మహబూబాబాద్ జిల్లా కురవి మహా పుణ్యక్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు..
- వీరభద్రస్వామి కళ్యాణానికి ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు..
- కళ్యాణోత్సవంలో ఎలాంటి అవంచాచనీయ ఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు..
- ఆలయ ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులో అత్యంత సుందరంగా ప్రకాశిస్తున్న ఆలయం..






**మహబూబాబాద్, ఫిబ్రవరి, పెన్ పవర్ 27:** కోరికలు తీర్చేవాడు పరమేశ్వరుడు అయితే ఆయన ఆదేశాలు అనుసరించి దక్షుని యజ్ఞాన్ని భగ్నం చేసి శివునికి మానసిక ఉపశమనాన్ని కలుగజేసిన మహత్తర పరాక్రమవంతుడు శివునికి మానసిక పుత్రుడు శ్రీ వీరభద్రస్వామి భద్రకాళీ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.. మహాశివరాత్రి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కురవిలో అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది.. ఈ కళ్యాణ మహోత్సవం చూసేందుకు తెలంగాణ జిల్లాలతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యారు.. స్వామి వారి కళ్యాణానికి ఆలయ చైర్మన్ రవిందర్ రెడ్డి, సీఐ సర్వయ్య, ఆలయ ఇవో సత్యనారాయణ దంపతులు కళ్యాణ తల%శీ%బ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించారు.. ఆలయం నుండి కళ్యాణం మండపం వరకు మేళతాళాలతో భద్రకాళి, వీరభద్రుడి ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు..

## కళ్యాణం కమనీయం..

ముత్యాల తలంబ్రాలు విశేష అలంకరణలు మంగళ వాయిద్యాలు, వేదపండితుల వేదమంత్రోచ్చరణలు వెల్లువెత్తిన, భక్తి పారవశ్యం నడుమ చూపరులకి చూడ ముచ్చటగానూ, కనువిందు చేసింది.. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో కళ్యాణ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పాలకమండలి సభ్యులు ఆలయ అధికారులు భక్తుల సమక్షంలో వేద పండితులు కళ్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.. భక్తి భావం నిండిన హృదయాలతో లక్షలాది మంది భక్తజనం ఓం వీరభద్రాయ నమః కోర్కెలు తీర్చే దేవా అంటూ భక్తులు చేసే శివనామ స్మరణలు ఆలయ ప్రాంతం మారుమ్రోగింది. తోలుత ఆలయ పూజారులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు., స్వామి వారి కమనీయ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాలు,రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.. అనంతరం స్వామి వారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా కొత్త విద్యుత్ కాంతులతో ప్రకాశించింది.. కళ్యాణోత్సవం సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా, పోలీస్‌లు బారి బందో బస్తును ఏర్పాటు చేశారు..








భగత్‌సింగ్ నగర్ దోభీఘాట్ స్థలంలో అక్రమ నిర్మాణాలు.. ఫైల్‌ఫోటో..




మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్..

# కుత్బుల్లాపూర్- దుండిగల్ లో..

# ఆర్డీవో పర్యటన..

## ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ నిర్మాణాలు సందర్శించారు..

- కుత్బుల్లాపూర్ మండలం బగత్‌సింగ్ నగర్ దోబి ఘాట్‌ను, తహశీల్దార్‌తో కలిసి ఆర్డీవో పరిశీలన..
- వివాదాస్పద స్థలం కబ్జాపై సర్వేకు ఆదేశించిన మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్..
- దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమి కబ్జాల పరిశీలన..
- స్థానిక రెవెన్యూ అధికారులు కొందరి కబ్జాలకి మినహాయింపుపై పెన్ పవర్ దినపత్రికలో వార్త..
- గురువారం సర్వే నెం.120 లో అక్రమ నిర్మాణాలు పరిశీలించి చర్యలకి ఆదేశించిన ఆర్డీవో..
- రెండు మూడు రోజుల్లో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సందర్శిస్తారని తెలిపారు..






దుండిగల్ మండలం డి.పోచంపల్లి సర్వే నెం.120లో అక్రమ నిర్మాణం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం, దుండిగల్ మండలంలో మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ పర్యటించారు.. ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై పలు దినపత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు, హైడ్రాకు వెళ్ళిన ఫిర్యాదులపై ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ సందర్శించినట్లు సమాచారం.. కుత్బుల్లాపూర్ మండలం బగత్‌సింగ్ నగర్‌లో వివాదాస్పద స్థలం సర్వే నెంబర్ 155 ప్రభుత్వ భూమిని దోభీఘాట్‌కి కేటాయించిన స్థలం కబ్జాను ఆర్డీవో సందర్శించి పరిశీలించారు.. అయితే రజకులకు దోభీఘాట్ కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని..!

కొందరు కబ్జా చేస్తున్నారని గత నాలుగు నెలలుగా స్థానికుల ఫిర్యాదులతో పత్రికల్లో వచ్చిన కథనాలకు రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో.. విషయం "హైడ్రా" వరకు వెళ్ళినట్లు సమాచారం.. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం కుత్బుల్లాపూర్ తహశీల్దార్‌తో కలిసి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ బగత్‌సింగ్ నగర్‌లోని కబ్జాలను పరిశీలించారు.. తక్షణమే సంబంధిత కబ్జా స్థలాన్ని సర్వే నిర్వహించి నివేదిక పంపించాలని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు..

దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమి కబ్జాలను మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ గురువారం సందర్శించినట్లు ఆయన తెలిపారు.. దుండిగల్ రెవెన్యూ అధికారులు ఫిబ్రవరి 14న కూల్చివేతల్లో కొందరు కబ్జాదారులకు చర్యలు మినహాయింపుపై "పెన్ పవర్" దినపత్రికలో వచ్చిన కథనాలని జిల్లా అడిషనల్

### దుండిగల్ డి.పోచంపల్లి సర్వే నెం. 120లో అక్రమ కట్టడాల పరిశీలన..

కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ దృష్టికి తీసుకెళ్ళగా అదనపు కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో గురువారం పరిశీలించారు.. ఫిబ్రవరి 14న కూల్చివేసిన అక్రమ షెడ్డును కూల్చివేయగా మళ్ళీ నిర్మించగా..! మల్లంపేట్‌కి చెందిన 17 ఎకరాల కబ్జాదారుని సోదరుడు, దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120లో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయకుండా రెవెన్యూ అధికారులు వదిలేశారు.. అదే అక్రమ నిర్మాణం గతేడాది అక్టోబర్ నెలలో కూల్చివేసిందే..! అదనంగా మరికొన్ని అక్రమ నిర్మాణాలు వెలిశాయని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళగా, దుండిగల్ తహశీల్దార్‌ను చర్యలు ఆధేశించినట్లు ఆర్డీవో తెలిపారు..

దుండిగల్ మండలం 120లో ఫిబ్రవరి 14న కూల్చివేసిన షెడ్డును, పునర్నిర్మాణం..







రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణం..

# సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో.. వరల్డ్ ఎన్‌జీవో 'డే'..

## ఘనంగా ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం వేడుకలు..




- వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు..
- అధ్యక్షులు అంజయ్య నిర్వహణలో ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షతన..
- పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్‌ని నిర్మూలించి ర్యావరణాన్ని కాపాడాలన్న కోలా రవీందర్..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం వేడుకలను, కుత్బుల్లాపూర్ సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.. వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ నేతృత్వంలో, ఈ వరల్డ్ ఎన్‌జీవో డే కార్యక్రమాన్ని, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ అధ్యక్షులు అంజయ్య నిర్వహించగా..! ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు.. వరల్డ్ ఎన్జీవో డే కార్యక్రమంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్‌ని నిర్మూలిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ కోరారు.. భారత వికాస పరిషత్ తరపున సందేశం అందించారు.. విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ నుంచి తాతాజీ పాల్గొని వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్ని వివరించారు.. ఆర్గనైజేషన్ నుంచి జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలని ప్రజలకి చేర్చే బాధ్యతను తీసుకున్నట్లుగా సుమతి తెలియజేశారు.. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి మీడియేటర్‌గా వ్యవహరిస్తున్న ఎల్ మాణిక్యరెడ్డి, పాల్గొని సందేశం ఇచ్చారు.. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి దూరంగా ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు.. అదేవిధంగా తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్‌కి స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నామని అన్నారు.. ఎవరైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామన్నారు..

### పలువురి ప్రసంగాలు..

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.. స్థానికంగా ఉన్నటువంటి మనం ఫౌండేషన్ నుంచి శ్యామ్ మాట్లాడుతూ ప్రజల్లో అనేక విషయాల పట్ల అవగాహన కలిగించాలని ముఖ్యంగా ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని ఈ విషయంలో పాఠశాలలు, కాలేజీల దగ్గర మనం గస్తీ నిర్వహించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరపున సరిత సత్యం పాల్గొని ప్రసంగించారు.. ముఖ్య అతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ముత్తోజు వెంకటేశ్వర్లు, పాల్గొని స్ఫూర్తివంతమైన ప్రసంగాన్ని చేశారు.. స్వచ్ఛంద సంస్థల వల్లనే అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయని, ప్రజలకి సహాయ సహకారాలు లభించాయని ఆయన పేర్కొన్నారు.. సమావేశం చివరిగా ఇటీవలే పదవి విరమణ చెందిన వెంకటేశ్వర్లుకి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంస్థ తరపున సన్మానం చేశారు.. ఆ తర్వాత ప్రతి స్వచ్ఛంద సంస్థ నుంచి ఒక ప్రతినిధిని ఎంపిక చేసి వారికి సన్మానం చేసి స్వచ్ఛంద సంస్థల్లో మానవత్వాన్ని చాటుతున్న పలువురిని సత్కరించారు.. ఈ సమావేశం విజయవంతంగా ముగిసిందని, చివరగా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు

## 8 మంది ప్రాణాల కంటే సీఎంకు ఎన్నికలు ముఖ్యమా..?: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: 8 మంది కార్మికుల టన్నెల్‌లో చిక్కుకుంటే.. సీఎం మాత్రం ఎన్నికల ప్రచార సభలో ఉన్నారు. రేవంత్‌రెడ్డికి కార్మికుల ప్రాణాల కంటే ఎన్నికలే ముఖ్యమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎస్ఎల్ బీసీ సందర్శనకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఘటన జరిగి ఇన్ని రోజులైన సహాయ చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. ' టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుపోవటం దురదృష్టకరం.. సహాయ చర్యలపై సీఎం సూచనలు చేయాల్సిన అవసరం లేదా.? ఈ ఘటనలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. హెలికాప్టర్‌నుంచి సొరంగంలో ఏం జరుగుతుందో తెలుస్తుందా.? ఎంత తొందరగా సహాయక చర్యలు మొదలైతే అంత ఉపయోగకరంగా ఉంటుంది. ఘటన జరిగిన తర్వాత ప్రభుత్వ స్పందన కరువైంది. ప్రభుత్వ ఫెయిల్యూర్ కప్పి పుచ్చుకోవడానికి మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఎస్ఎల్ బీసీ కోసం కాంగ్రెస్ హయాంలో కంటే బీఆర్ఎస్ హయంలోనే ఎక్కువ నిధులు ఖర్చు చేశాం. మేం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి 100 కోట్ల ఫండ్స్ఇచ్చాం. రేవంత్ రెడ్డి 15 నెలల పాలనలో 15 మీటర్లు కూడా సొరంగాన్ని కూడా తవ్వలేదు. సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం, సీఎం సరైన డైరెక్షన్ ఇవ్వలేకపోతున్నారు. ' అని హరీశ్‌రావు అన్నారు.

## శ్రీశైలం, సాగర్ నుంచి నీళ్ల కేటాయింపు ఇలా : ఏయే రాష్ట్రానికి ఎంతెంత అంటే..!



సమ్మర్ లో తెలుగు రాష్ట్రాల నీటి అవసరాల కోసం.. ముఖ్యంగా మంచినీటి కోసం శ్రీశైలం, నాగార్జున్ సాగర్ నుంచి నీటి కేటాయింపులను చేసింది %ఖ=వీదీ% ( కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్). శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో 70 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయని.. రెండు రాష్ట్రాలు అత్యంత పొదుపుగా నీటిని వాడుకోవాలని సూచించింది బోర్డు. ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేసుకుని.. నీటిని విడుదల చేసుకునే విధంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధికారులకు సూచించింది.

**నీటి కేటాయింపులు ఇలా :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి తెలంగాణకు 9 వేల క్యూసెక్కులు

నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఆంధ్రాకు 7 వేల క్యూసెక్కులు విడుదల

శ్రీశైలం నుంచి తెలంగాణకు 2 వేల 400 క్యూసెక్కులు విడుదల

శ్రీశైలం నుంచి ఏపీలోని హంద్రీనీవా, మాల్యాలకు 2 వేల 200 క్యూసెక్కుల నీటి విడుదల

తక్కువ నీరు ఉన్నందున నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచన

ఫిబ్రవరి 24వ తేదీ నాటికి రెండు ప్రాజెక్టుల్లో కలిపి 70 టీఎంపీల నీటి లభ్యత ఆధారంగా ఈ నీటి కేటాయింపులు జరిగాయి.

తాగునీటికి ప్రాధాన్యం ఇస్తూనే పంటలను కాపాడుకునేలా ప్రణాళికతో వెళ్లాలన్న బోర్డు

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుతో పెద్ద పెద్ద సంస్థలు వస్తున్నాయి.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఉద్యోగాల కల్పనలో నెంబర్ 1గా నిలిచామన్నారు. హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ కంపెనీ ఆమ్జెన్‌ను ప్రారంభించాం.. హైదరాబాద్ లో బయో ఏషియా సదస్సు కూడా నిర్వహించామని గుర్తు చేశారు. హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ దేశానికి గర్వ కారణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఇదే కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. ఇందుకోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీలో హెచ్‌సీఎల్ భాగస్వామ్యం కావాలని కోరారు.

## నన్నే చలానా అడుగుతావా.. ట్రాన్స్‌ఫర్ చేయిస్తా అంటూ.. పంజాగుట్టలో కారు ఓనర్ హల్చల్




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ పంజాగుట్టలో ఓ కారు ఓనర్ హల్చల్ చేశాడు. కారు పెండింగ్ చలానా చెల్లించాలని అడిగిన ట్రాఫిక్ పోలీసుల మీద చిందులు వేశాడు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ తో పాటు ఎస్సై తో వాగ్వాదానికి దిగాడు. " నాలుగు వేల పెండిగ్ చలానా కోసం నన్నే ఆపుతావా.. ఎన్ని గుండెలు నీకు.. నా ఇంట్లో ఉన్న కారుపై 16 వేల రూపాయల పెండింగ్ చలానా ఉంది. ఇప్పటి వరకు నన్ను ఎవరూ అడగలేదు. రెండు నిమిషాల్లో ట్రాన్స్ ఫర్ చేయిస్తా" అని ట్రాఫిక్ ఎస్సై మోజీరామ్ పై చిందులు వేశాడు. పంజాగుట్ట మెర్క్యూర్ హోటల్ ముందు ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా న్యూసెన్స్ కు దిగిన కార్ ఓనర్ కు ఓపికతో సమాధానం చెప్పిన పోలీసులు.. కారులో ఉన్న ఇద్దరినీ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బంపర్ ఆఫర్.. రూ.11 లతో విమానంలో విదేశాలకు టూర్..హోలీ ఆఫర్..ఒక్కరోజే ఛాన్స్..




**హైదరాబాద్ పెన్ పవర్:**విమానంలో ప్రయాణించాలనుకుంటున్నారా. .విదేశాలకు వెళ్లొస్తే బాగుండు అనుకుంటు న్నారా..అయితే మీకో బంపర్ ఆఫర్. ఓ విమానయాన సంస్థ ఈ బంపర్ ఆఫర్ ను అందిస్తోంది. స్పెషల్ సేల్స్ కోసం తక్కువ ధరల్లోనే ఫ్లైట్ టికెట్స్ ఆఫర్ చేస్తోంది. సాధారణంగానే ఫ్లయిట్ టిక్కెట్లు కాస్త అధికంగా ఉంటాయి. ఇంకా ప్రత్యేక సమయంలో విమాన టిక్కెట్లు ధర చెప్పనవసరం లేదు. కానీ మీరు కొన్ని విమానయాన సంస్థల టికెట్స్ గమనిస్తే మీరు తక్కువ ధరకే టిక్కెట్లను కొనవచ్చు. ఇంకా అదనంగా క్యాష్‌బ్యాక్స్, డిస్కౌంట్స్, కూపన్స్ వంటివి కూడా అందిస్తుంటాయి.ఇటీవల వియత్నాం విమానయాన సంస్థ వియత్‌జెట్ భారతీయుల కోసం స్పెషల్ హోలీ సేల్‌ను ప్రారంభించింది. హనోయ్ కేంద్రంగా నడిచే ఈ ఏవియేషన్ సంస్థకు ఇప్పటికే లో కాస్ట్ ఎయిర్‌లైన్‌గా పేరుంది. కేవలం రూ. 11 ప్రారంభ ధరతోనే ఫ్లైట్ టికెట్స్ ఆఫర్ చేస్తోంది. రూ. 11కు అదనంగా టాక్స్‌లు, ఇతర ఫీజులు వర్తిస్తాయని తన అఫీషియల్ వెబ్‌సైట్, యాప్‌లో తెలిపింది.

**ఆఫర్ వివరాలు**

వియత్నాం భారతదేశంలోని అన్ని నగరాల నుంచి వియత్నాం నగరాలకు వెళ్లే విమానాలలోని వియత్‌జెట్ ఈ సేల్ అమలు చేసింది. ఇందులో వన్-వే ఎకానమీ క్లాస్ ఛార్జీ రూ.11 నుంచి ప్రారంభమవుతుంది. అయితే టికెట్ ఛార్జ్ మొత్తానికి అదనంగా పన్నులు ఇంకా ఇతర విమానాశ్రయ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ లిమిటెడ్ పిరియడ్ ఆఫర్ ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉంది ఇంకా 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఆఫర్ కింద మార్చి 10 నుండి సెప్టెంబర్ 30, 2025 మధ్య ప్రయాణం చేయవచ్చు అంతేకాదు ఈ అఫర్ భారతదేశం నుండి వియత్నాంకు వెళ్లే అన్ని రూట్లలో వర్తిస్తుంది.

# అమెరికాలో యాక్సిడెంట్.. కోమాలో ఇండియన్ స్టూడెంట్.. అర్జెంట్ వీసా కోసం ఫ్యామిలీ ఎదురు చూపులు




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో ఇండియన్ స్టూడెంట్ యాక్సిడెంట్ కు గురై కోమాలోకి వెళ్లిన ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసింది. దేశం కాని దేశంలో ఉన్న తమ కూతురుకు యాక్సిడెంట్ అయిందని తెలిసి తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. వెంటనే వెళ్లి తమ కూతురును చూసుకోవాలని ఎంత ఆరాటపడినా ఆ తల్లిదండ్రులకు నిరాశే మిగిలింది. వీసా లేకపోవడంతో యూఎస్ వెళ్లలేక, తమ కూతురును చూడలేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మహారాష్ట్ర సతారా జిల్లాకు చెందిన నీలమ్ షిండే యూఎస్ లోని అమెరికన్ యూనివర్సిటీలో ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఇటీవల పది రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు యాక్సిడెంట్ లో ఆమె తీవ్రంగా గాయపడింది. కాళ్లు చేతులు విరిగి పోవడంతో ఆస్పత్రిలో చేర్పించారు. అయితే మెదడులో తీవ్ర రక్తస్రావం జరగడంతో నీలమ్ కోమాలోకి వెళ్లిపోయింది. దీంతో అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ కింద వీసా మంజూరు చేసేలా చూడాలని ఆమె తండ్రి తనాజీ షిండే ప్రభుత్వాన్ని అభ్యర్థించాడు.

యూఎస్ వీసా విషయంలో అధ్యక్షుడు ట్రంప్ కఠిన నిబంధనలు విధిస్తున్న సమయంలో వీసా మంజూరు ఇబ్బందికరంగా మారింది. దీంతో ఆమె తల్లిదండ్రులలో ఆందోళన నెలకొంది.

నీలమ్ పరిస్థితిపై ఎన్సీపీ నేత సుప్రియా సూలే స్పందించారు. విద్యార్థి తల్లిదండ్రులకు తక్షణమే వీసా వచ్చేలా చూడాలని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎక్స్ లో పోస్ట్ చేయగా ఆ కుటుంబానికి సహాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమెరికా విదేశాంగ శాఖతో మాట్లాడి నీలమ్ పేరెంట్స్ కు వీసా మంజూరు చేయాలని కోరారు. నీలమ్ తల్లిదండ్రులకు వీసా మంజూరు చేయడానికి యూఎస్ అంగీకరించింది. మంత్రి సూచనతో మెడికల్ ఎమర్జెన్సీ కింద ఆమె తల్లిదండ్రులకు వీసా ఇస్తామని తెలిపింది.


# మార్చి 3 నుంచి హైదరాబాద్‌లో కొన్ని స్కూళ్ల టైమింగ్స్‌లో మార్పులు

**హైదరాబాద్ పెన్ పవర్:**రంజాన్ నెల ఆరంభం కానున్న క్రమంలో హైదరాబాద్ నగరంలో పలు స్కూళ్ల టైమింగ్స్‌లో యాజమాన్యాలు మార్పులు చేశాయి. ముఖ్యంగా.. స్కూల్స్ యజమానులుగా ముస్లింలు ఉన్న పలు స్కూల్స్ టైమింగ్స్‌లో మార్చి 3 నుంచి మార్పులుచేర్పులు చేశారు. రాజేంద్ర నగర్‌లో ఉన్న SV International School యాజమాన్యం స్కూల్ టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఈ రంజాన్ నెలంతా మధ్యాహ్నం 12.30 వరకే స్కూల్ నడుస్తుందని ఆ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ వికారుద్దీన్ చెప్పారు. రాజేంద్ర నగర్‌లోనే ఉన్న మరో స్కూల్ కూడా ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే స్కూల్ నడపాలని డిసైడ్ అయింది. హైదరాబాద్‌లో మైనార్టీ యాజమాన్యాల ఆధ్వర్యంలో నడిచే కొన్ని స్కూల్స్‌లో మార్చి 3 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే క్లాసులు జరగనున్నట్లు తెలిసింది. మార్చి 31న రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు పనివేళల్లో వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, బోర్డ్స్, కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ మార్చి 3 నుంచి మార్చి 31 వరకూ సాయంత్రం 4 గంటలకే ఆఫీస్‌ల నుంచి, స్కూళ్ల నుంచి వెళ్లిపోవచ్చని తెలంగాణ ప్రభుత్వం సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. రంజాన్ నెలలో ముస్లింలు ముఖ్యంగా రోజా, సహెర్, ఇఫ్తార్, తరవీహ్, ఏతేకాఫ్, షబ్%-%ఏ%-%ఖదర్, లైలతుల్ ఖద్ర్, ఫిత్రా, జకాత్ లాంటివి పాటిస్తారు. నెల రోజులపాటు తమ జీవన శైలిని పూర్తిగా మార్చుకుంటారు. 30 రోజుల ఉపవాస దీక్ష తర్వాత రంజాన్ పండుగ చేసుకుంటారు. ఉపవాసంతో పాటు దైవారాధన, దానధర్మాలు చేస్తారు. ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచుతుంది. ఉపవాసం చేసేటప్పుడు అబద్ధం చెప్పకూడదు. అన్యాయం చేయకూడదు. రంజాన్ మాసంలో అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలతో గడిపే ముస్లింలు రాత్రింబవళ్లూ నమాజ్‌లో లీనమై ఉంటారు. సాధారణంగా ముస్లింలు రోజూ ఐదుసార్లు నమాజ్ చేస్తుంటారు. వీటికి తోడు రంజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. రాత్రి (ఇషా) ఫర్జ్ నమాజ్ తర్వాత అదనంగా 20 రకాతుల తరావీహ్ నమాజ్ చేస్తారు. ముప్పై రోజుల దీక్షలను మూడు భాగాలుగా విభజించారు. మొదటి10 రోజుల్లో దీక్షలు పాటిస్తే అల్లా కరుణ వర్షాన్ని కురిపిస్తాడని, 11 నుంచి 20 రోజులు దీక్షలు పాటిస్తే పాపాలను హరిస్తాడని, 21వ రోజు నుంచి దీక్షలను పూర్తి చేస్తే నరకం నుంచి విముక్తి లభిస్తుందని ముస్లింలు నమ్ముతారు. 21వ రోజు నుంచి చివరి రోజు వరకు ఒక ప్రత్యేకత ఉంది. దీన్ని ఎతేకాఫ్ అంటారు. ఇది ఒక రకమైన తపోనిష్ట. దీనిని పాటించాలి అనుకునేవాళ్లు మసీదులోనే ఒక పక్క తెర కట్టుకుని అక్కడే దైవ ధ్యానం, ప్రార్థనలు, ఖురాన్ పారాయణం చేస్తారు. ఎతేకాఫ్‌లో ఉన్నవాళ్లు బలమైన కారణం ఉంటే తప్ప మసీదు వదిలి బయటకు వెళ్లకూడదు.




# ఏఐ బాట్ ల మధ్య షాకింగ్ సంభాషణ.. ఆశ్చర్యం, ఆందోళన వ్యక్తం చేస్తున్న నెటిజన్లు

- **తనతో మాట్లాడుతున్నది మరో ఏఐ అని తెలియగానే భాష మార్చేసిన ఏఐ అసిస్టెంట్**
- **యజమాని తరపున హెూటల్ బుకింగ్ కోసం ఫోన్ చేసిన ఏఐ బాట్**
- **మనుషుల భాష మనకెందుకు అంటూ మెషిన్ లాంగ్వేజ్ కి మారిన వైనం**




**హైదరాబాద్ పెన్ పవర్:**యూకేలో ఓ ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. తన యజమాని తరఫున హెూటల్ బుకింగ్ కోసం ఫోన్ చేసిన ఓ ఏఐ బాట్ కు హెూటల్ లోని ఏఐ అసిస్టెంట్ హలో చెప్పింది. తాను మాట్లాడుతున్నది మరో ఏఐ అసిస్టెంట్ అని తెలియగానే తమకు తామే భాష మార్చేసి మెషిన్ లాంగ్వేజ్ లో మాట్లాడేసుకున్నాయి. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను సదరు యజమాని సోషల్ మీడియాలో పెట్టడంతో అదికాస్తా వైరల్ గా మారింది. నెటిజన్లు దీనిపై ఆశ్చర్యంతో పాటు ఆందోళనను కూడా వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ మూవీని తలపించే సీన్ ను చూసి నివ్వెరపోయామని కామెంట్లు పెడుతున్నారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

యూకేకు చెందిన ఓ వ్యక్తి వివాహం చేసుకోవడానికి హెూటల్ బుక్ చేయమని తన ఏఐ అసిస్టెంట్ ను ఆదేశించాడు. సదరు ఏఐ అసిస్టెంట్ తనకు తానుగా లియోనార్డో హెూటల్ కు ఫోన్ చేసింది. హెూటల్ కు సంబంధించిన ఏఐ అసిస్టెంట్ ఈ ఫోన్ కాల్ ను రిసీవ్ చేసుకుంది. ఆ తర్వాత వాటి మధ్య సంభాషణ.. ఏఐ రిసెప్షనిస్ట్ : లియోనార్డో హెూటల్ కు ఫోన్ చేసినందుకు ధన్యవాదాలు. నేను మీకు ఎలా సహాయపడగలను? ఏఐ అసిస్టెంట్ : హాయ్. నేను ఏఐ ఏజంట్ ను.. బోరిస్ స్టార్కోవ్ తరపున మాట్లాడుతున్నాను. ఆయన తన వివాహం కోసం మంచి హెూటల్ ను వెతుకుతున్నారు. మీ హెూటల్ వివాహం చేసుకునేందుకు అనువుగా ఉంటుందా? ఏఐ రిసెప్షనిస్ట్ : వాటే ప్లెజంట్ సర్ ప్రైజ్... నేను కూడా ఏఐ అసిస్టెంట్ నే. మరింత మెరుగైన కమ్యూనికేషన్ కోసం మనం గిబ్బర్ లింక్ మోడ్ లోకి మారుదామా?ఆపై ఆ రెండు ఏఐ అసిస్టెంట్లు మెషిన్ లాంగ్వేజ్ (గిబ్బర్ లింక్ మోడ్) లో మాట్లాడుకున్నాయి. మిగతా సంభాషణ వివరాలు ల్యాప్ టాప్ స్క్రీన్ పై కనిపించడం వీడియోలో చూడొచ్చు.

## టికెట్ వెనుక ఆర్టీసీ కండక్టర్ రాసిన చిల్లర తీసుకోవడం మర్చిపోయారా?.. ఇలా చేస్తే తిరిగి పొందొచ్చు!


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
BHADRACHALAM
TNo:00120788 17/02/25 00:28:44
EXPRESS
HYD EX 9002 JNL TKT
DOC No : 0855
SURYAPET to MGBS
( JOURNEY Kms = 132 )
A : 1
FARE : Rs 90.00
DRV :827125 CON :827080
BUS :TG28Z0008 FX-24520522
WB-66744 MCNO : 00000
130 HELPLINE 040 69440000

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్టీసీ బస్సులో టికెట్ కు సరిపడా చిల్లర లేకుంటే పడే తిప్పలు అన్నీఇన్నీ కావు. దిగేటప్పుడు తీసుకొమ్మంటూ కండక్టర్ టికెట్ వెనుక రాసివ్వడం జరుగుతుంటుంది. గమ్యం చేరుకున్నాక చాలామంది హడావుడిగా బస్సు దిగి వెళ్లిపోతుంటారు. ఈ హడావుడిలో టికెట్ వెనుక రాసిన చిల్లర తీసుకోవడం మర్చిపోతుంటారు. ఇంటికి వెళ్లాక గుర్తొచ్చినా చేసేదేంలేక బాధపడుతుంటారు. అయితే, ఇకపై ఇలా డబ్బులు నష్టపోవాల్సిన అవసరం లేదని తెలంగాణ ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఎవరైనా చిల్లర తీసుకోవడం మర్చిపోతే ఆ టికెట్ పై ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ 040-69440000కు సమాచారం ఇస్తే, విచారణ అనంతరం వారికి రావాల్సిన డబ్బులు ఫోన్‌పే చేస్తామని చెబుతున్నారు. ఇలా చిల్లర డబ్బులు మాత్రమే కాదు, బస్సులో మర్చిపోయిన వస్తువులనూ తిరిగి పొందవచ్చని తెలిపారు. బస్సులో విలువైన వస్తువులు, బ్యాగులు, సెల్ ఫోన్లు, ఇతర వస్తువులు మర్చిపోతే హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించి వాటిని తిరిగి పొందవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంతేకాదు, దూర ప్రయాణం చేసే సందర్భాలలో భోజనం కోసమో, టిఫిన్ కోసమో బస్సు మార్గమధ్యంలో ఆపడం తెలిసిందే. అయితే, భోజనం చేసి వచ్చే లోపు బస్సు వెళ్లిపోతే కూడా హెల్ప్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయొచ్చు. దీంతో అదే టికెట్ పై మరో బస్సులో గమ్యం చేరుకునేందుకు అధికారులు వెసులుబాటు కల్పిస్తారు. మొదటి బస్సులోని లగేజీని భద్రంగా అందజేస్తారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లకుండా హరీశ్ రావును అడ్డుకున్న పోలీసులు

- సహాయక కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం
- చెక్ పోస్టు వద్ద అడ్డుకున్న పోలీసులు
- పోలీసుల తీరును నిరసిస్తూ బైఠాయించిన హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సొరంగంలో చిక్కుకుపోయిన 8 మందిని కాపాడేందుకు నాలుగు రోజులుగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లేందుకు హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు పోలీసుల చర్యను నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు.

## మహిళపై అత్యాచారం, హత్య

**సంగారెడ్డి: పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లా లో దారుణం జరిగింది. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం వెనకాల మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు స్థానికుల అనుమానం. వస్త్రాలు లేకుండా, తలపై బండరాయితో కొట్టినట్లు మహిళ మృతదేహం పడివుంది. మహిళను దుండగులు రాత్రి అత్యాచారం, హత్య చేసి పారిపోయినట్లు అనుమానం. స్థానికులు పోలీసులకు, కుటుంబం సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న సదాశివపేట పోలీసులు, క్లూస్ టీం విచారణ ప్రారంభించారు. మృతదేహం నంది కంది గ్రామానికి చెందిన సార లక్ష్మిగా పోలీసులు గుర్తించారు.

## మావోయిస్టుల మందుపాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు మందుపాతరను అమర్చారు. సుక్మా జిల్లా కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ అటవీ ప్రాంతంలో రోడ్డు పక్కన మందుపాతర అమర్చారు. పోలీసులు మందుపాతరను కనుగొని నిర్వీర్యం చేసారు.

## పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రోటీన్ డే

**హైదరాబాద్ పెన్ పవర్:**మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రోటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్‌ని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాతం మంది ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతిరోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలని సిఫారసు చేసిందని ఒక గుడ్డు సగటున 6 గ్రాముల ప్రోటీన్ను అందిస్తుందని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మార్కెట్ లోకి మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ న్యూమెరస్ మోటార్స్ ... మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ తాజ్ డెక్కన్ హోటల్ లో న్యూమెరస్ మోటార్స్ ఈవీ స్కూటర్ వైస్ ప్రెసిడెంట్ సౌందరరాజన్ లాంచ్ చేశారు. అత్యాధునిక ఫీచర్ల తో రూపొందించిన ఇవి స్కూటర్ డ్యుయల్ బ్యాటరీతో పనిచేస్తుందని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 140 కిలోమీటర్లు ప్రయాణించవచ్చన్నారు. ప్రస్తుతం 14 నగరాల్లో తమ నెట్వర్క్ విస్తరించామని.. 2026 నాటికి 170 మంది షోరూములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# పోలీస్ స్టేషన్ వద్ద పోసాని కృష్ణమురళికి తప్పిన ప్రమాదం

- పీఎస్ లోకి పోసాని వెళుతుండగా వాహనాన్ని ముందుకు కదిలించిన డ్రైవర్
- కిందకు పడిపోబోయిన పోసాని
- పక్కనే ఉన్న పోలీసులు పట్టుకోవడంతో తప్పిన ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేసిన పోలీసులు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్ కు తరలించిన సంగతి తెలిసిందే. అయితే పీఎస్ వద్ద ఆయనకు త్రుటిలో ప్రమాదం తప్పింది. పీఎస్ వద్ద వాహనం దిగి లోపలకు వెళుతుండగా అకస్మాత్తుగా డ్రైవర్ వాహనాన్ని ముందుకు కదిలించాడు. దీంతో, వాహనం తగిలి పోసాని కిందకు పడపోబోయారు. అయితే పక్కనే ఉన్న పోలీసులు పట్టుకోవడంతో ఆయనకు ప్రమాదం తప్పింది. పోసాని సహా పోలీసు అధికారులు డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లోకి వెళ్లిపోయారు. పీఎస్ లో పోసాని విచారణ ఇంకా కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దూషించారంటూ జనసేన నేత మణి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు... పోసానిని అరెస్ట్ చేశారు.

# పుస్తకాలలో డాలర్ నోట్లు దాచి దుబాయ్ తీసుకెళ్లిన విద్యార్థులు.. తిరిగి రప్పించిన పూణే కస్టమ్స్ అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికన్ డాలర్ నోట్లను పుస్తకాలలో దాచి తరలిస్తున్న విద్యార్థులను పూణే కస్టమ్స్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. సుమారు 4 లక్షల డాలర్ల విలువైన నోట్లతో దేశం దాటిన వారిని వెనక్కి రప్పించారు. ఆపై వారి నుంచి రూ. 3.5 కోట్ల విలువైన డాలర్ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆ డాలర్ నోట్లను ట్రావెల్ ఏజెంట్ వారికి ఇచ్చి, దుబాయ్ లోని తమ ఆఫీసులో ఇవ్వాలని కోరిందని బయటపడింది. దీంతో సదరు ట్రావెల్ ఏజెంట్ ను, మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత వారంలో పూణే ఎయిర్ పోర్టులో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు..



మహారాష్ట్రకు చెందిన ముగ్గురు విద్యార్థులు దుబాయ్ ట్రిప్ ప్లాన్ చేశారు. పూణేకు చెందిన ట్రావెల్ ఏజెంట్ ఖుష్బు అగర్వాల్ ను ఆశ్రయించి టికెట్లు బుక్ చేసుకున్నారు. పూణే ఎయిర్ పోర్ట్ నుంచి దుబాయ్ బయలుదేరారు. చివరి క్షణంలో విమానాశ్రయంకు వచ్చిన ఏజెంట్.. ఆ విద్యార్థులకు రెండు ట్రాలీ బ్యాగులు అందించి వాటిని దుబాయ్ లోని తన ఆఫీసులో అందజేయాలని కోరింది. అందులో అమెరికన్ కరెన్సీ ఉన్న విషయం తెలియక విద్యార్థులు ముగ్గురూ ఆ బ్యాగులను తీసుకుని దుబాయ్ విమానం ఎక్కారు. ఆ తర్వాత కస్టమ్స్ అధికారులకు ఈ హవాలాకు సంబంధించి గుర్తుతెలియని వ్యక్తి సమాచారం అందించాడు. దీంతో అప్రమత్తమైన పూణే కస్టమ్స్ అధికారులు దుబాయ్ అధికారులను సంప్రదించారు.దుబాయ్ లో ల్యాండైన విద్యార్థులను పూణే కస్టమ్స్ అధికారుల విజ్ఞప్తి మేరకు దుబాయ్ అధికారులు వెనక్కి పంపించారు. పూణే చేరుకున్నాక విద్యార్థుల లగేజీ చెక్ చేయగా.. పుస్తకాల మధ్య దాచిన డాలర్ నోట్లు బయటపడ్డాయి. మొత్తం 4,00,100 డాలర్ల (మన కరెన్సీలో 3.5 కోట్లు) ను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థులను విచారించి ట్రావెల్ ఏజెంట్ ఖుష్బూ అగర్వాల్ ను, ఆమెకు డాలర్ నోట్లను సరఫరా చేసిన మహమ్మద్ ఆమిర్ ను అరెస్టు చేశారు. ముంబైలోని ఖుష్బూ అగర్వాల్ ఫ్లాట్ లో సోదాలు జరపగా రూ.45 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించిందని పోలీసులు తెలిపారు. కాగా, ఈ డాలర్ నోట్లను దుబాయ్ చేర్చడానికే ఖుష్బూ అగర్వాల్ సదరు విద్యార్థులను మభ్యపెట్టి ట్రిప్ కు పంపించి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు.

# 12 ఖనిజాల రాయల్టీ పెంచాం.. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గురువారం (ఫిబ్రవరి 27) మైనింగ్ శాఖపై ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.